క్లుప్తంగా

నేడు గురుకుల ప్రవేశ పరీక్షలు

డిచ్‌పల్లి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (సీవోఈ)లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మండలంలోని ధర్మారం(బి) గురుకుల కళాశాలలో ఆదివారం సీవోఈ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సంగీత ప్రకటనలో తెలిపారు. సీవోఈ సెట్ పరీక్ష ఉదయం 10 గంట నుంచి ఒంటి గంట వరకు ఉంటుందన్నారు.

మధ్యాహ్నం డిగ్రీ ప్రవేశ పరీక్ష

తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ధర్మారం(బి) గురుకుల కళాశాలలోని పరీక్షా కేంద్రంలో టీజీయూజీసెట్–2023 ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. ఈ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందన్నారు.

సీపీకి శుభాకాంక్షలు



ఖలీల్‌వాడి : సీపీ నాగరాజు జన్మదిన వేడుకలను కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పోలీస్ సిబ్బంది, ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సి బ్బంది, పోలీస్ కార్యాలయం సిబ్బంది, టీఎన్జీవోస్ నాయకులు, ఐఎంఏ అసోసియేషన్ సి బ్బంది, సీపీకి అభినందనలు తెలిపారు.

పింఛన్ల పంపిణీపై ఆరా

నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం మల్కాపూర్ తండాలో పంపిణీ చేస్తున్న పింఛన్లపై ఎంపీడీవో మల్లేశ్ లబ్ధిదారులను ఆరా తీశారు. శనివారం గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో జీపీ కార్యాలయానికి వెళ్లి పింఛన్ల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన లబ్ధిదారులను విచారణ చేశారు. గ్రామంలో అభివృద్ధి పనులు, ఇంటి పన్నుల వసూళ్లపై జీపీ కార్యదర్శి సంతోష్‌ను ప్రశ్నించారు. బ్రాంచ్ పోస్టాఫీస్ చంద్రం, గోపాల్ నాయక్, వసంతరావు ఉన్నారు.

తారిఖ్ అన్సారీకి అభినందన



నిజామాబాద్ నాగారం : తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ నూతన చైర్మన్ తారిఖ్ అన్సారీకి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. మర్యాద పూర్వకంగా నూతన చైర్మన్ తారిఖ్ అన్సారీ మంత్రిని కలిశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేశ్వర్ ఉన్నారు. తారిఖ్ అన్సారీకి వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ మాయావార్ రాజేశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు.

పశువుల యజమానులపై చర్యలు తీసుకోవాలి



సుభాష్‌నగర్ : నగరంలో ప్రతి కూడలిలో ఆవులు, ఎద్దులు రోడ్లపై సంచరిస్తున్నాయని, రోడ్లపై వదిలేసిన పశువుల యజమానులపై చర్యలు తీసుకోవాలని హిందూవాహిని నాయకులు కోరారు. ఈమేరకు మున్సిపల్ కమిషనర్ చిత్రామిశ్రాకు వినతిపత్రం అందజేశారు. నాయకులు అనిల్ కదం, బినయ్, దాత్రిక రమేష్, అనీష్ రాజ్, సాకేత్, గజానంద్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

జక్రాన్‌పల్లి: మండలంలోని బాలానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ కుంచాల విమల భూమి పూజ చేసి పనులను శనివారం ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన రూ. 10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిహారిక, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి సంతోష్, మండల ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్, కుంచాల రాజు పాల్గొన్నారు.

'అవినీతిపై ప్రశ్నిస్తే తప్పా..?'

నిజామాబాద్ నాగారం : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కోటగల్లీలో రూ. 10 లక్షల అవినీతి జరిగిందని ఇన్‌చార్జి చైర్మన్ రవీందర్ రెడ్డి శనివారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. కోటగల్లీ సొసైటీలో క్యాషియర్ భాస్కర్, కార్యదర్శి రాజు, రూ. 10 లక్షల అవినీతి చేశారని ఆరోపించారు. అవినీతిపై ప్రశ్నిస్తే తప్పుడు సంతకం చేసి అవిశ్వాసం పెట్టారన్నారు.

10న రేవంత్‌రెడ్డి పాదయాత్ర

ఖలీల్‌వాడి: జిల్లాలోకి ఈనెల 10న ప్రవేశించనున్న పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో పాదయాత్రపై హైదరాబాద్‌లో శనివారం కాంగ్రెస్ నాయకులు సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు తదితరులున్నారు.

ఏడాదికే పగుళ్లు..

- సీసీ, బీటీ రోడ్లలో కనిపించని నాణ్యత
- మారుతినగర్, గంగాస్థాన్‌లో పరిస్థితి దారుణం



మారుతినగర్‌లో స్థానికులే తవ్వుకున్న మురికి కాలువ



మారుతినగర్‌లో బీటలు వారిన సీసీ రోడ్డు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్) : నగరంలో పలు డివిజన్లలో వేసిన సీసీ, బీటీ రోడ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయి. కాంట్రాక్టర్ల కక్కుర్తి తనంతో నాణ్యత లోపించి ఏడాది తిరగకముందే గుంతలు తేలుతున్నాయి. తద్వారా రూ.లక్షల ప్రజాధనం వృథా అవుతోంది. 42వ డివిజన్ పరిధిలోని మారుతి నగర్, గంగాస్థాన్ ప్రాంతాల్లోని పలు కాలనీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కొన్ని వీధులకు అసలే సీసీ రోడ్డు లేకపోగా, వేసిన రోడ్లు కొన్ని రోజులకే నాణ్యత తేలిపోవడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డు ఒక చోట కుంగిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొంటున్నారు. ఇందుకు నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, రోడ్లు మరింత పాడవకముందే మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

అభివృద్ధికి నోచుకోని డ్రెయినేజీ వ్యవస్థ

మారుతినగర్, గంగాస్థాన్ కాలనీల్లోని డ్రెయినేజీ వ్యవస్థ ఇంత వరకు అభివృద్ధికి నోచుకోలేదు. ఇక్కడి ప్రజలు మున్సిపల్ కార్పొరేషన్‌కు అన్ని రకాల పన్నులు కడుతున్నా మురికి కాలువలను నిర్మించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. లోతట్టుగా ఉన్న ప్రాంతాల్లో మురికినీరు బయటకు వెళ్లడానికి డ్రెయినేజీలు లేకపోవడంతో స్థానికులు ఇబ్బందిగా మారింది. అపార్ట్‌మెంట్ల నుంచి వచ్చే మురుగు ఎక్కడిక్కడే నిలిచిపోతుంది. తద్వారా దోమల బెడద ఎక్కువైందని, వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీల ప్రజలే స్వయంగా పైపు లైన్లు వేసుకుని మురికి కాలువలను తీసుకున్నారు.

'మన ఊరు-మన బడి' పనులు పూర్తవ్వాలి



అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఆర్‌డీవో

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి మండలం ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో చేపట్టిన మన ఊరు – మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి (డీఆర్‌డీవో), మండల ప్రత్యేకాధికారి చందర్‌నాయక్ సూచించారు. శనివారం ఆయన డిచ్‌పల్లి మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి, దూస్‌గాం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మన ఊరు– మన బడి పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్‌ను, పాఠశాల హెచ్‌ఎంను అడిగి పనుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం హరితహారం నర్సరీ, అంగన్‌వాడీ కేంద్రాలను, క్రీడాప్రాంగణాలను పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని ఆదేశించారు. క్రీడాప్రాంగణంలో క్రీడా పరికరాలను అమర్చాలన్నారు. ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు, ఎంపీవో నిట్టు కిషన్‌రావు, ఏపీవో సుధాకర్, హెచ్‌ఎం, జీపీ కార్యదర్శి వినయ్ తదితరులున్నారు.

స్పందించకుంటే ఉద్యమిస్తాం



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నిజామాబాద్ నాగారం : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పీఆర్సీ ప్రకటించాలని లేకుంటే ఉద్యమిస్తామని జేఏసీ చైర్మన్ రఘునందన్ తెలిపారు. శనివారం విద్యుత్‌శాఖ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 8లోగా స్పందించకుంటే పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ రెంజర్ల బాలేష్ కుమార్, కో చైర్మన్ పూదరి గంగాధర్, కో కన్వీనర్ తోట రాజశేఖర్, ఏ కాశీనాథ్, బి సురేష్ కుమార్, గంగారాం నాయక్, నాంపల్లి, 1104 ప్రెసిడెంట్ రాజేందర్, నిజాముద్దీన్, ఉమారాణి బోధన్ డివిజన్ కన్వీనర్ గంగాధర్ నిజాంబాద్ డివిజన్ చైర్మన్ సతీష్ ఆర్మూర్ డివిజన్ రాజేశ్వర్, డీసీ రాజు, మూర్తి, నిజాముద్దీన్, ఉమారాణి, లక్ష్మణ్ నాయక్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, ఇంజినీర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

న్యాయ సమస్యలను పరిష్కరిస్తాం



విశ్రాంతి గదిని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి సునీత

ఇందూరు(నిజామాబాద్ అర్బన్) : ఫారెస్టు అధికారులకు, సిబ్బందికి విధి నిర్వహణలో ఎదురయ్యే ఎలాంటి న్యాయ సమస్యలను పరిష్కరించేందుకు సలహాలు, సూచనలు అందిస్తామని జిల్లా జడ్జి సునీత అన్నారు. శనివారం జిల్లా ఫారెస్టు కార్యాలయానికి వచ్చిన ఆమె మహిళల విశ్రాంతి గదిని ప్రారంభించారు. అనంతరం డీఎఫ్‌వో వికాస్ మీనాతో కలిసి ఫారెస్టు సిబ్బందితో సమావేశమయ్యారు. న్యాయపరమైన సమస్యలు, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి తమ న్యాయ శాఖ సిబ్బందిని ఎప్పుడైనా సంప్రదించవచ్చన్నారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో వికాస్ మీనా జిల్లా జడ్జికి జ్ఞాపికను అందజేశారు. ఇందులో నిజామాబాద్ ఎఫ్‌డీవో రామ్ కిషన్, ఎఫ్ఆర్వో పద్మారావు, రెండు డివిజన్ల రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత



ప్రహరీని కూల్చివేసిన అధికారులు

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ రూరల్ మండలం ఆకుల కొండూర్ గ్రామంలో శనివారం అక్రమ కట్టడాలను గ్రామ పంచాయతీ సిబ్బంది కూల్చివేశారు. గ్రామంలో తమ స్థలాల సరిహద్దులు మించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారు వాటిని తొలగించుకోవాలని గతంలో చాటింపు చేశారు. రోడ్లపైకి వచ్చి నిర్మాణాలు చేపట్టిన వారి ఇంటికొలతలు వేసి నిబంధనలు పాటించకుండా నిర్మించుకున్న కట్టడాలను కూల్చివేశారు.

క్రీడాకారులకు నిరంతరం సహకరిస్తాం



నిజామాబాద్‌నాగారం : క్రీడాకారులందరికీ ఎల్లప్పుడు సహకరించి వారి ఉన్నతికి తోడ్పడతామని కేర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో అంతర్ కళాశాలల చెస్ పోటీల్లో కేర్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి బి శివసాయి (బీకాం ఫైనల్ ఇయర్) వర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం కేర్ డిగ్రీ కళాశాలలో క్రీడాకారుడు శివసాయిని ఘనంగా సన్మానించి సర్టిఫికెట్ మెడల్ అందజేశారు. 10 నుంచి 12వ తేదీ వరకు జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో శివసాయి పాల్గొంటున్నారని, ఆయన జాతీయస్థాయి పోటీలకు వెళ్లేందుకు క్రీడాకారుడికి అయ్యే ఖర్చును తామే భరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నరేష్, సీనియర్ అధ్యాపకులు వినయ్, సందేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సన్మానం



నిజామాబాద్‌నాగారం : తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేసి పదవులు పొందిన వారికి జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్‌రావు చేతుల మీదుగా శనివారం జెడ్పీ హాల్‌లో ప్రత్యేకంగా సత్కరించారు. ఇందులో ప్రభుత్వ ప్లీడర్‌గా శ్రీహరి ఆచార్య, ఏజీపీగా ఎన్నికైన యెండల ప్రదీప్, బిజినెస్ మెనేజ్‌మెంట్ విభాగంలో డాక్టరేట్ పొందిన పులి జైపాల్‌ను శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీపీ మధుసూదన రావు, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఏటీఎస్ శ్రీనివాస్, కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు రమణారావు, మాణికేశ్వర్ రావు తదితరులున్నారు.

నూతన డైరీ ఆవిష్కరణ



నిజామాబాద్ నాగారం : తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యుత్ ఉద్యోగుల జిల్లా సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను విద్యుత్‌శాఖ ఎస్ఈ రవీందర్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈ హరిచంద్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు కిసాన్ నాయక్, కార్యదర్శి రాంసింగ్, అడ్వైజర్ గంగారాం నాయక్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్, సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

గుంతలతో చింత..



బస్వాగార్డెన్ నుంచి మహాలక్ష్మి నగర్‌కు వెళ్లే దారిలో గుంతలమయంగా మారిన రోడ్డు

వినాయక్‌నగర్‌లో ప్రధాన రోడ్డు తప్ప అంతర్గత రోడ్లన్నీ పూర్తిగా గుంతలమయంగా మారాయి. ఈ దారుల గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతర్గత రోడ్లను కూడా మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: ఇనాయత్, ఏఈ, మున్సిపల్

ఫోన్ నంబర్ : 7815957053

మహిళ లేనిదే సృష్టి లేదు

- ఆర్పీలు, ఆశాలు, అంగన్‌వాడీల సేవలు మరువలేనివి
- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా
- ఉమెన్స్ డే సందర్భంగా మహిళలకు సన్మానం

నిజామాబాద్‌నాగారం : సృష్టికి మూలం స్త్రీ అని మహిళ లేనిదే సృష్టి లేదని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా అన్నారు. శనివారం నగరంలోని శ్రీరామగార్డెన్‌లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మెప్మా ఆర్పీలకు, అంగన్‌వాడీ టీచర్లకు, ఆశావర్కర్లతో ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేసి సత్కరించారు. అనంతరం అందరికీ చీరలు పంపిణీ చేయడంతో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా మొదటి, రెండవ దశలో ప్రాణాలు పణంగా పెట్టి క్షేత్రస్థాయిలో పనిచేశారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు గర్భిణుల్లో పోషకాహారం లోపం రాకుండా, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. నా రాజకీయ గురువు కేసీఆర్ అని, మానాన్న చూపిన మార్గంలో ప్రజలకి సేవ చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే తరాల కోసం ముందస్తు ప్రణాళికతో పని చేస్తున్నానన్నారు.

నగర అభివృద్ధిలో భాగంగా నూతన మున్సిపల్ భవనం, స్థానిక యువతకి ఐటీ రంగంలో ఉపాధిని కల్పించాలనే ఉద్దేశంతో ఐటీ హబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అందరి సహకారంతో నగరాన్ని అభివృద్ధి చేస్తూ మీకు ఏళ్ల వేళలా అండగా ఉంటానని తెలిపారు. మేయర్ దండు నీతూ కిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాతను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, అలీం, సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, కార్పొరేటర్లు తదితరులున్నారు.



అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఆర్పీలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

సమాచారం..

రేపు మైనారిటీ లబ్ధిదారుల ఎంపిక

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ రూరల్ మండల కార్యాలయంలో ఈనెల 6న(సోమవారం) మైనారిటీ లబ్ధిదారులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్లేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022–23 గాను వివిధ యూనిట్ల ఏర్పాటు కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి సోమవారం ఉదయం 10.30 గంటలకు ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారు అన్ని డాక్యుమెంట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,950	వెండి (కిలో)	68,400
22 క్యారెట్స్	52,493		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	20	క్యాప్సికం	20	40
బెండకాయ	50	70	గాజరుగడ్డ	20	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	25	40	దోసకాయ	10	20
బీర్నీసుకాయ	35	50	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	30	50
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్–1– బలగం,1.30,7.30; సార్– 4.30,10.20
స్క్రీన్–2– గ్రంథాలయం–1.35; గ్యాంగ్‌లీడర్–4.30; వినరో భాగ్యము విష్ణుకథ–7.20; ఇన్ కార్(తెలుగు)–10.10
స్క్రీన్–3– ఆర్గానిక్ మామ –హైబ్రిడ్ అల్లుడు –,10.32,4.20,7.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– వినరో భాగ్యము విష్ణుకథ–1.30; యాంటీ–మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) – 7.20; బలగం–4.30 10.10
స్క్రీన్–2 – సార్–12.50,7.00; –ఆర్గానిక్ మామ –హైబ్రిడ్ అల్లుడు,3.50, 10.00
స్క్రీన్–3– గ్రంథాలయం–2.00; –ఇన్ కార్(తెలుగు)5.05; పఠాన్–హిందీ–7.15; వినరో భాగ్యము విష్ణు కథ– 10.30
స్క్రీన్–4– గ్యాంగ్‌లీడర్–11.50,6.20,9.40; సెల్ఫీ(హిందీ)–3.15

దేవి	సార్
నటరాజ్	ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	మిస్టర్ కింగ్స్
విజయ్	బలగం

సంక్షిప్తం

మానవీయ కోణంలో వైద్యమందించాలి



ఖలీల్‌వాడి : జిల్లా కేంద్రంలోని జీజీహెచ్‌కు పేద, మధ్య తరగతి రోగులే వస్తుంటారని వారికి సరైన వైద్యం అందించాలని రోగులతో ప్రేమతో మాట్లాడుతూ వారి రోగాలను నయం చేయాలని వైఎస్సార్ టీపీ అర్బన్ అసెంబ్లీ నియోజక వర్గ కోఆర్డినేటర్ బుస్సాపూర్ శంకర్ పేర్కొన్నారు. శనివారం పార్టీ నేతలతో జీజీహెచ్‌ను సందర్శించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. నాయకులు గణేశ్, కస్తూరి ప్రవీణ్, కారంపూరి రవి, సంతోష్, ఇస్మాయిల్ ఖాన్, ఎలైజర్, తల్లా సాగర్ తదితరులున్నారు.

కరువు భత్యం అమలు చేయాలి

ధర్పల్లి : బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులందరికీ కరువు భత్యాన్ని అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు రమేశ్ డిమాండ్ చేశారు. ఈ మేర కు ధర్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీ ల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. బీడీలు చుట్టే కార్మికులకు వెయ్యి బీడీలకు, కరువు భత్యం రూ.9.40 పైసలు పెంచి అమలు చేయాలని కోరారు. బీడీ కార్మికులు రాజవ్వ, కవిత, లక్ష్మి, భాగవ్వ ఉన్నారు.

16 కుక్కలకు ఆపరేషన్లు



నిజామాబాద్ నాగారం : జిల్లా కేంద్రానికి కుక్కలు పెట్టే ప్రత్యేక టీం వచ్చింది. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఎంహెచ్‌ఓ సాజీద్‌అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక టీం బృందం కుక్కలను పట్టుకున్నారు. నగరంలోని వినాయక్‌నగర్, ఆర్య నగర్, సుభాష్‌గర్, ఎన్జీవోస్ కాలనీల్లో 16 కుక్కలను పట్టుకుని కుక్కలకు ప్రత్యేకంగా ఆపరేషన్లు చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జక్రాన్‌పల్లి : మండలంలోని అర్గుల్‌కు చెందిన ఏళ్లసారం ధర్మయ్యకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ. 22 వేల చెక్కును సర్పంచ్ గోర్త పద్మ శనివారం పంపిణీ చేశారు.

ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ వద్దు



నిజామాబాద్‌నాగారం : ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ మంచిది కాదని, ఆరోగ్యం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని గైనకాలజీ వైద్యురాలు అంకం భానుప్రియ తెలిపారు. శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో నాగారంలోని డైట్ కళాశాలలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంకం భానుప్రియ మాట్లాడుతూ మహిళలు జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థినిల సందేహాలను ఆమె నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షుడు రమేశ్ కులకర్ణి, కోశాధికారి చింతల గంగాదాస్, ప్రోగ్రాం చైర్మన్ అబ్బాయి లింబాద్రి, డైరెక్టర్ పాలాస సత్యనారాయణ, కళాశాల లెక్చరర్లు ఉన్నారు.